**ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం**

**ప్రాంతీయ వార్తా విభాగం**

**జాతీయ వార్తలు**

**తేదీ: 12.10.2024** **సమయం 1230 గంటలు**

**ముఖ్యాంశాలు**

1.రాష్ట్రపతి ద్రౌపదిముర్ము రేపటి నుంచి మూడు ఆఫ్రికా దేశాల్లో అధికార పర్యటన జరుపుతారు.

2.ఆంధ్ర ప్రదేశ్, రాజస్తాన్ రాష్ట్రాల్లో గ్రామీణ స్థానిక సంస్థలకు 15వ ఆర్థిక సంఘం నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది.

3. ఈ రోజు దేశవ్యాప్తంగా విజయదశమి పండుగను జరుపుకుంటున్నారు.

4. **భారత బంగ్లాదేశ్ జట్ల మధ్య చివరి టీ 20 క్రికెట్ మ్యాచ్ ఈరోజు హైదరాబాద్ లో జరుగుతుంది.**

**PRESIDENT VISIT-THREE NATION:** రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రేపటి నుంచి ఈ నెల 19వ తేదీ వరకు మూడు ఆఫ్రికా దేశాల్లో పర్యటిస్తారు అల్జీరియా మోరిటనియా మలవి దేశాల్లో రాష్ట్రపతి పర్యటిస్తున్నారు భారత రాష్ట్రపతి ఈ దేశాల్లో పర్యటించిన ఇదే మొదటిసారి కావడంతో ఈ పర్యటన చారిత్రాత్మక ప్రాముఖ్యత సంతరించుకుంది భారత్ జి 20 అధ్యక్ష బాధ్యతల సమయంలో ఆఫ్రికన్ యూనియన్ కు జి 20 కూటమిలో శాశ్వత సభ్యత్వం కల్పించిన ఏడాది తరువాత రాష్ట్రపతి పర్యటన జరుగుతోంది తన పర్యటన సందర్భంగా ద్వైపాక్షిక సమావేశాలు భారతీయ సంతతితో సమావేశాలు నిర్వహించి రాష్ట్రపతి పరస్పర ప్రయోజనకరమైన అంశాలపై చర్చలు జరుపుతారు రేపటి నుంచి అక్టోబర్ 15వ తేదీ వరకు రాష్ట్రపతి అల్జీరియా సందర్శిస్తారు అల్జీరియా అధ్యక్షుడు అబ్దుల్ మజీద్ త్రిభునే తో ఆమె సమావేశం జరుపుతారు భారత అల్జీరియా ఆర్థిక వేదిక సదస్సుఉద్దేశించి ఆమె ప్రసంగిస్తారు రెండవ దశలో 16 అక్టోబర్ నుంచి మారిటానియా సందర్శించే రాష్ట్రపతి ఆఫ్రికా యూనియన్ లో అధ్యక్ష బాధ్యత వహిస్తున్న మారిటానియాలో సమావేశాలు నిర్వహిస్తారు ఆదేశ అధ్యక్షుడిని కలిసిపోవడంతో పాటు భారతీయ సంతతికి చెందిన వారితో కూడా

ఆమె సమావేశం అవుతారు తన పర్యటనలో చివరి భాగంలో రాష్ట్రపతి 17వ తేదీ నుంచి 19వ తేదీ వరకు రాష్ట్రపతి మలవి సందర్శిస్తారు మలావి నాయకత్వంతో ద్వైపక్షక చర్చలతో పాటు కీలకమైన వాణిజ్య పారిశ్రామిక నాయకత్వంతోను ప్రవాస భారతీయులతో కూడా ఆమె సమావేశాలు జరుపుతారు. రాష్ట్రపతి పర్యటన వల్ల ఆఫ్రికా దేశాలతో భారత సంబంధాలు మరింత పటిష్టమవుతాయని భావిస్తున్నారు.

**FINANCE COMMISSION GRANTS:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి ఆంధ్రప్రదేశ్ రాజస్థాన్ లో గ్రామీణ స్థానిక సంస్థలకు ఆర్థిక కమిషన్ 15వ ఆర్థిక కమిషన్ నిధులను కేంద్ర ప్రభుత్వం మొదటి వాయిదాగా విడుదల చేసింది ఆంధ్రప్రదేశ్ కు 396 కోట్ల రూపాయలుగా సమీకృత గ్రాంట్లు 593 కోట్ల రూపాయల అనుబంధ గ్రాంట్ ఇచ్చినట్లు పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ వెల్లడించింది. ఎంపిక చేసిన తొమ్మిది జిల్లా పంచాయతీలు 615 బ్లాక్ పంచాయతీలు 12 వేల ఎనిమిది వందల యాభై మూడు గ్రామపంచాయతీలకు ఆంధ్రప్రదేశ్ లో ఈ నిధులు విడుదల చేస్తారు రాజస్థాన్కు 507 కోట్ల రూపాయల యునైటెడ్ గ్రాంట్ 761 టైడ్ గ్రాంట్ ను 22 జిల్లా పంచాయతీలు 287 బ్లాక్ పంచాయతీలు 968 గ్రామపంచాయతీలకు ఇచ్చారు. సమీకృత నిధుల కింద రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్లో పేర్కొన్న 29 అంశాలపై స్థానిక అవసరాలను తీర్చేందుకు పంచాయతీలకు అధికారం ఉందని వ్యవసాయం గ్రామీణ గృహ నిర్మాణం విద్యా పారిశుధ్యం ఈ అంశాల్లో ఉన్నాయని మంత్రిత్వ శాఖ వెల్లడించింది మరోపక్క అనుబంధ గ్రాంట్లు పారిశుద్ధ్యం బహిరంగ మలవిసర్జన రహిత హోదా నీటి నిర్వహణ మొదలైన వాటి సేవలను నిర్వహించేందుకు సహాయపడతాయి.

సిక్కిం లో సరిహద్దు రహదారుల సంస్థ 200236 కోట్ల రూపాయల ఖర్చుతో నిర్మించిన 75 మౌలిక సదుపాయాల ప్రాజెక్టులను రక్షణ మంత్రి రాజ్నాథ్ సింగ్ ఈరోజు ప్రారంభిస్తారు. సరిహద్దు రహదారుల సంస్థ నిర్వహించే ఈ కార్యక్రమంలో 22 రోడ్లు 51 వంతెనలు మరో రెండు ప్రాజెక్టులను ప్రారంభిస్తారు 11 సరిహద్దు రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాలలో సరిహద్దు రహదారుల సంస్థ ఈ ప్రాజెక్టులను నిర్మించింది అండమాన్ నికోబార్lo కూడా ఈ ప్రాజెక్టులు ఉన్నాయి.

**DAY TRAIN ACCIDENT:** దక్షిణ రైల్వే పరిధిలోని చెన్నై డివిజన్లో గుమ్మిడి పూండి సమీపంలో నిన్న జరిగిన రైలు ప్రమాదంపై ఉన్నత స్థాయి దర్యాప్తునకు ఆదర్శించారు నిన్న రాత్రి మైసూర్

దర్భంగా భాగమతి ఎక్స్ప్రెస్ ఆగి ఉన్న గూడ్స్ రైలును కవరపెట్టాయి వద్ద ఢీకొంది ఈ సంఘటనలో ప్రాణ నష్టం లేనప్పటికీ 16 మంది ప్రయాణికులు గాయపడ్డారు వారికి వివిధ ఆసుపత్రుల్లో చికిత్స అందిస్తున్నారు. ప్రమాదానికి కారణాన్ని ఉన్నత స్థాయి కమిటీ దర్యాప్తు నివేదిక సమర్పించిన తరువాత నిర్ధారిస్తామని దక్షిణ రైల్వే జనరల్ మేనేజర్ తెలియజేశారు పట్టాల పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని కానీ ఇంకా 10 గంటలు పట్టవచ్చునని ఆయన తెలియజేశారు. రైల్వే భద్రత కమిషనర్ కూడా ఘటనా స్థలాన్ని పరిశీలించుంచి ఆంధ్రప్రదేశ్ నుంచి చెన్నై మార్గంలో వెళ్లే రైళ్ళను దారి మళ్ళించారు. జమ్మూ కాశ్మీర్లో కొత్త ప్రభుత్వం ఏర్పాటు చేస్తానని నేషనల్ కాన్ఫరెన్స్ ఉపాధ్యక్షుడు ఉమర్ అబ్దుల్లా ప్రతిపాదించారు నిన్న శ్రీనగర్లోని రాజ్ భవన్లో లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హాను కలుసుకుని ఉమర్ అబ్దుల్లా తన ఎమ్మెల్యేల మద్దతు లేఖలను అందించారు కాంగ్రెస్ తో సహా సంకీర్ణ భాగస్వాములు ఇచ్చిన మద్దతు  లేఖలను కూడా ఆయన సమర్పించారు.

**PM-VIJAYA DASHMI:** ఈరోజు దేశవ్యాప్తంగా విజయదశమి పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటున్నారు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము దేశ ప్రజలకు విజయదశమి శుభాకాంక్షలు తెలియజేశారు. అన్యాయం పై న్యాయం విజయం సాధించిన సందర్భంగా విజయదశమి పండుగ జరుపుకుంటామని ఈ సందర్భంగా అనేక స్ఫూర్తిదాయకమైన ఆత్మగౌరవానికి కర్తవ్యం పరాయణతకు ప్రవర్తనలో పవిత్రతకు వినయానికి న్యాయం కోసం సాహసోపేతమైన పోరాటానికి సంబంధించిన కథలు మనం వింటుంటామని రాష్ట్రపతి అన్నారు అందరికీ విజయం సౌభాగ్యం సంతోషం ఈ సందర్భంగా సిద్ధించాలని ఆమె ఆకాంక్షించారు ఉపరాష్ట్రపతి జగదేవ్ ధన్కడ్  కూడా విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ అన్ని రకాల చెడును అంతం చేస్తామని ఈ సందర్భంగా ప్రతి ఒక్కరూ ప్రతిజ్ఞ చేయాలని పిలుపునిచ్చారు ప్రధానమంత్రి నరేంద్రమోదీ విజయదశమి శుభాకాంక్షలు తెలియజేస్తూ దుర్గ దేవి శ్రీరామచంద్రుడి ఆశీర్వ వచనాలతో ప్రజలు ప్రతి పార్శ్వంలో జీవితంలో విజయం సాధించాలని ఆకాంక్షించారు.  పశ్చిమ బెంగాల్ లో నవరాత్రి పూజలు ఈరోజు ముగుస్తాయి దుర్గాదేవి విగ్రహాలను సింధూర్ కెల తర్వాత నిమజ్జనం చేస్తారు కోల్కతాలో దుర్గ పూజ ఉత్సవంలో ఉత్తమ పూజ పండుగ  పందిళ్ళకు బహుమతులు ఇచ్చారని ఆకాశవాణి కోల్కతా విలేకరి తెలియచేస్తున్నారు.

**US-IRAN SANCTIONS:** ఇరాన్ పై ఇంధన వాణిజ్యం పై ఆంక్షలు విధిస్తున్నట్లు అమెరికా ప్రకటించింది ఇజ్రాయిల్ పై ఇరాన్ క్షిపణి దాడి అనంతరం అమెరికా ఈ చర్య తీసుకుంది. ఇరాన్ తన అణు కార్యక్రమానికి నిధులు సమకూర్చుకునేందుకు జరిపే చర్యలకు అంతరాయం కలిగించేందుకు అమెరికా ఈ నిర్ణయం తీసుకుందని అమెరికా విదేశాంగ మంత్రి అంటోనీ బ్లింకేం తెలియజేశారు ఇరాన్ పై సైనిక స్పందన చూపాలని ఇజ్రాయిల్ ప్రభుత్వం యోచిస్తున్న సమయంలో యుద్ధ మరింత తీవ్రతరం కావచ్చునని ఆందోళన మచ్చ అమెరికా ఈ ఆంక్షలను ప్రకటించింది.

భారత బంగ్లాదేశ్ మధ్య చివరి t20 క్రికెట్ మ్యాచ్ ఈరోజు హైదరాబాద్లో జరుగుతుంది సాయంత్రం ఏడు గంటలకు ఈ మ్యాచ్ ప్రారంభమవుతుంది మూడు మ్యాచ్ల ఈ సిరీస్ లో రెండు సున్నా ఆధిక్యంలో ఉన్న భారత జట్టు మూడో మ్యాచ్ కూడా గెలుచుకుని సిరీస్ ను కైవసం చేసుకోవాలని ఉత్సాహంతో ఉంది మరోపక్క బెంగుళూరులో బుధవారం నాడు న్యూజిలాండ్తో ప్రారంభం కానున్న మూడు మ్యాచ్ల టెస్ట్ సిరీస్ కు భారత క్రికెట్ నియంత్రణ బోర్డు 15 మంది సభ్యుల భారత జట్టును ప్రకటించింది రోహిత్ శర్మ ఈ జట్టుకు కెప్టెన్ గాను జస్ప్రీత్ బుమ్రా వైస్ కెప్టెన్ గాను ఉంటారని బీసీసీఐ ఒక ప్రకటనలో తెలియజేసింది.